నేడు రంగధాముని చెరువు వద్ద సద్దుల బతుకమ్మ

కూకట్‌పల్లి: కూకట్‌పల్లి రంగధాముని (ఐడీఎల్‌)చెరువు వద్ద గురువారం సాయంత్రం 6 గంటలకు సద్దుల బతుకమ్మ వేడుకలు నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. నియోజకవర్గ మహిళలు, కార్యకర్తలు ప్రతి ఒక్కరూ పాల్గొని బతుకమ్మ వేడుకలను విజయవంతం చేయాలన్నారు.

కంపెనీ ఎదుట కార్మికుల ఆందోళన



బాలానగర్‌: బాలానగర్‌ ఉషా ఫ్యాన్‌ కంపెనీ కార్మికులు బుధవారం ఆందోళన బాట పట్టారు. తమకు వేతనాలు చెల్లించకుండా యాజమాన్యం కాలయాపన చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మూడు నెలల నుంచి వేతనాలు చెల్లించకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల ఆందోళనతో యాజమాన్యం దిగివచ్చి రెండు, మూడు రోజుల్లో చెల్లింపులు చేస్తామని హామీ ఇవ్వడంతో కార్మికులు ఆందోళన విరమించారు.

ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడిగా పుల్లయ్య



పుల్లయ్యను సన్మానిస్తున్న ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు

మూసాపేట: ఆర్యవైశ్య సంఘం కూకట్‌పల్లి మండల అధ్యక్షుడిగా దుద్దెల పుల్లయ్యను బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కూకట్‌పల్లి మండల సంఘం పెద్దలు చెరుకు కుమారస్వామి, ఉప్పల చంద్రశేఖర్‌, పూర్ణచందర్‌, ఇతర సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో హైదర్‌నగర్‌ బస్తీ అధ్యక్షుడు బిల్లకండి శ్రీధర్‌, ప్రతినిధులు రాఘవేంద్ర, అరవింద్‌, వివిధ బస్తీల అధ్యక్షులు మందుమూల రాజు, బుస శ్రీనివాస్‌, ఉప్పల శ్రీనివాస్‌, మూసాపేట మాజీ అధ్యక్షుడు లక్ష్మణ్‌ తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు సన్మానం.. నగదు అందజేత



కార్మికులను సన్మానిస్తున్న అసోసియేషన్‌ సభ్యులు

ఆల్విన్‌కాలనీ: రామకృష్ణ వెల్ఫేర్‌ అసోసియేషన్‌ ఆధ్వర్యంలో దసరా సందర్భంగా కాలనీలో పనిచేసే 30 మంది కార్మికులను బుధవారం సన్మానించి నగదు అందజేశారు. కార్యక్రమంలో అసోసియేషన్‌ అధ్యక్షుడు జనంపల్లి పురంధర్‌రెడ్డి, కార్యదర్శి ఆర్‌.రామచ్రంద్రరావు, కమిటీ సభ్యులు జి.ప్రసాద్‌, శ్రీధర్‌రావు, వెంకటేశ్వరరావు, సూర్యనారాయణ మూర్తి, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకారుల అభివృద్ధికి కృషి



చేపపిల్లలను వదులుతున్న మత్స్యశాఖ చైర్మన్‌ సాయికుమార్‌

శామీర్‌పేట్‌: మత్స్యకారుల అభివృద్ధి కొరకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర మత్స్యశాఖ చైర్మన్‌ సాయికుమార్‌ అన్నారు. 100 శాతం సబ్సిడీతో రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో పంపిణీ చేస్తున్న 3.60 లక్షల చేపపిల్లలను బుధవారం మేడ్చల్‌ జిల్లా, శామీర్‌పేట పెద్దచెరువులో వదిలారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మత్స్యశాఖ చైర్మన్‌ సాయికుమార్‌, మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్‌, ఎమ్మెల్యే మల్లారెడ్డి వేరువేరుగా విచ్చేసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత ప్రభుత్వ హయాంలో మత్స్యకారులను గాలికి వదిలేశారని, ఆంధ్రా కాంట్రాక్టర్లకు మేలు చేశారని ఆరోపించారు. మత్స్యకారుల కుటుంబాల అభివృద్ధికై పంచవర్ష ప్రణాళికలను రూపొందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ అధికారి పూర్ణిమ, జిల్లా చైర్మన్‌ మన్నె రాజు, హాజ్‌ కమిటీ సభ్యుడు ముజీబ్‌, కాంగ్రెస్‌ పార్టీ మేడ్చల్‌ జిల్లా అధ్యక్షుడు హరివర్ధన్‌రెడ్డి, మండల అధ్యక్షులు శంకర్‌గౌడ్‌, జైపాల్‌రెడ్డి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

సైబరాబాద్‌ కమిషనరేట్‌లో బతుకమ్మ వేడుకలు

రాయదుర్గం: గచ్చిబౌలిలోని సైబరాబాద్‌ కమిషనరేట్‌లోని పరేడ్‌ గ్రౌండ్‌లో బుధవారం బతుకమ్మ వేడుకలను నిర్వహించారు. సైబర్‌ క్రైమ్స్‌ డీసీపీ బాలాదేవి ఆధ్వర్యంలో ఎస్‌బీ డీసీపీ సాయి శ్రీ, చైల్డ్‌ సేఫ్టీ వింగ్‌ డీసీపీ సృజన, ఇతర పోలీసు అధికారులు, పోలీసులు వారి కుటుంబసభ్యులతో కలిసి ఆడిపాడారు. కార్యక్రమంలో సైబరాబాద్‌ సీపీ అవినాష్‌మహంతి, పోలీసు అధికారులు జోయెల్‌ డేవిస్‌, షీటీమ్స్‌ ఇన్‌స్పెక్టర్‌ సునీత, సీఏఓ అడ్మిన్‌ గీత, పోలీసులు, వారి కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

విద్యార్థి అదృశ్యం



సాక్షి, సిటీబ్యూరో: స్నేహితులతో కలిసి బయటకు వెళ్లిన ఓ విద్యార్థి తిరిగి ఇంటికి రాని సంఘటన బాలానగర్‌ పోలీస్‌ స్టేషన్‌ పరిధిలో బుధవారం చోటు చేసుకుంది. సీఐ నరసింహారాజు వివరాల ప్రకారం సిక్కుబస్తీలో నివాసముండే బసంతి కౌర్‌ వద్ద ఆమె సోదరి కుమారుడు బీరు సింగ్‌ (14) ఉంటున్నాడు. 9వ తరగతి చదువుతున్న బీరు సింగ్‌ ఈ నెల 8వ తేదీన తన స్నేహితులతో కలసి సమీపంలోని గడ్డిచేను వద్ద ఆడుకుంటున్నాడు. అటువైపుగా వెళ్లిన బసంతి కౌర్‌ తొందరగా ఇంటికి రావాలని బీరు సింగ్‌కు చెప్పి ఇంటికి వెళ్లిపోయింది. సాయంత్రం బీర్‌ సింగ్‌ ఇంటికి రాకపోవడంతో ఆందోళనకు గురైన ఆమె బీరు సింగ్‌ స్నేహితులను ఆరా తీసింది. తమకేమీ తెలియదని వారు చెప్పడంతో పలుచోట్ల గాలించినప్పటికీ ఆచూకీ లభ్యం కాలేదు. దీంతో పోలీసులకు ఫిర్యాదు చేసింది. బీరు సింగ్‌ నీలిరంగు ప్యాంటు, నీలిరంగు టీ షర్టు ధరించి ఉన్నాడని, హిందీ, పంజాబీ భాషలు మాత్రమే మాట్లాడతాడని పేర్కొంది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



సుమిత్రా నగర్‌లోని కనకదుర్గాదేవి ఆలయం వద్ద అన్నదానంలో కార్పొరేటర్‌ రోజాదేవి తదితరులు



మూసాపేటలో అమ్మవారికి పూజలో భక్తులు



మూసాపేట జనతానగర్‌లో అమ్మవారిని దర్శించుకున్న తూము శ్రావణ్‌కుమార్‌, శ్రీనివాస్‌ తదితరులు



శ్రీ గణేష్‌ నగర్‌లో దుర్గామాత వద్ద అన్నదానం



పీజేఆర్‌ నగర్‌లో అమ్మవారి పూజలో సతీష్‌రావు తదితరులు



ఎల్లమ్మబండ ఎన్‌టీఆర్‌ నగర్‌లో..



మూసాపేటలోని రేణుకా ఎల్లమ్మతల్లి ఆలయంలో సరస్వతీ దేవిగా అమ్మవారు



హస్మత్‌పేట్‌లోని పోచమ్మ గుడిలో అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే కృష్ణారావు, కార్పొరేటర్‌ నరసింహ యాదవ్‌

నవరాత్రి ఉత్సవం.. భక్తుల సంతోషం

కూకట్‌పల్లి నియోజకవర్గ జంట సర్కిళ్ల పరిధిలో దసరా నవరాత్రోత్సవాల వైభవంగా కొనసాగుతున్నాయి. బుధవారం పలు దేవాలయాల్లో అమ్మవార్లకు ప్రత్యేక అలంకరణలు చేశారు. ఉదయం నుంచి భక్తులు ఆలయాలకు విచ్చేసి ప్రత్యేక పూజలు చేశారు. పలు పార్టీల నాయకులు అమ్మవార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. –కూకట్‌పల్లి



హస్మత్‌పేట్‌ చౌరస్తాలో అమ్మవారిని దర్శించుకున్న జంపన్న ప్రతాప్‌, దుండగుల యాదగిరి



బాలానగర్‌ డివిజన్‌ ఫిరోజ్‌గూడలో అమ్మవారిని దర్శించుకున్న కార్పొరేటర్‌ రవీందర్‌ రెడ్డి



ఆల్విన్‌కాలనీ సాయిబాబా మందిరంలో..



అమ్మవారి పూజలో పాల్గొన్న భక్తులు



ఉమామహేశ్వర ఆలయంలో కుటుంబ సభ్యులతో కలిసి పూజలు చేసిన శేరిలింగంపల్లి ఎమ్మెల్యే గాంధీ



ఫతేనగర్‌లోని వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో విద్యార్థులకు ప్యాడ్స్‌ అందజేస్తున్న కార్పొరేటర్‌ సతీష్‌ గౌడ్‌

నియోజకవర్గాన్ని అగ్రగామిగా తీర్చిదిద్దుతా

● ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ

గచ్చిబౌలి: ప్రజా సంక్షేమం...శేరిలింగంపల్లి సర్వతోముఖాభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నామని పీఏసీ చైర్మన్‌, ఎమ్మెల్యే గాంధీ స్పష్టం చేశారు.శేరిలింగంపల్లి సర్కిల్‌ పరిధిలోని కొండాపూర్‌, గచ్చిబౌలి, శేరిలింగంపల్లి డివిజన్లలో రూ.5.10 కోట్ల వ్యయంతో చేపట్టే సీసీరోడ్లు, లింకురోడ్డు, బాక్స్‌ టైప్‌ కల్వర్టు నిర్మాణ పనులకు ఆయన కార్పొరేటర్లు, అధికారులతో కలిసి బుధవారం శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాలనీలు, బస్తీలలో మౌలిక వసతులు పూర్తి స్థాయిలో కల్పించేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని అగ్రగామి నియోజకవర్గంగా మారుస్తున్నామన్నారు. కార్యక్రమంలో కొండాపూర్‌, గచ్చిబౌలి, శేరిలింగంపల్లి కార్పొరేటర్లు గంగాధర్‌రెడ్డి, హమీద్‌పటేల్‌, రాగం నాగేందర్‌యాదవ్‌, జీహెచ్‌ఎంసీ శేరిలింగంపల్లి సర్కిల్‌ అధికారులు, కాలనీవాసులు పాల్గొన్నారు



కొండాపూర్‌ డివిజన్‌లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే గాంధీ

చందానగర్‌ డివిజన్‌ పరిధిలో..

చందానగర్‌ : చందానగర్‌ డివిజన్‌ పరిధిలో సుమారు కోటి రూపాయలతో సీసీ రోడ్ల పనులకు బుధవారం ఎమ్మెల్యే గాంధీ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్‌ పరిధిలోని సురక్ష కాలనీలో రూ.30 లక్షలు, సత్య ఎన్‌క్లేవ్‌లో రూ.35 లక్షలు, భవానీపురం కాలనీలో రూ.35 లక్షలతో సీసీ రోడ్ల పనులు చేపడతారన్నారు. చందానగర్‌ డివిజన్‌ పరిధిలో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తామన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్‌ మంజుల రఘునాథ్‌రెడ్డి, కాంగ్రెస్‌ నాయకులు రఘునాథ్‌రెడ్డి, కార్యకర్తలు, కాలనీవాసులు పాల్గొన్నారు.



చందానగర్‌లో ..శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే గాంధీ

అలరించిన నృత్య ప్రదర్శనలు

మాదాపూర్‌: శిల్పారామంలో నిర్వహిస్తున్న దసరా ఉత్సవాలు, బతుకమ్మ, శారీస్‌ ఆఫ్‌ ఇండియా సందర్శకులను ఆకట్టుకుంటున్నాయి. ఉత్సవాలలో భాగంగా బుధవారం కొత్తగూడెం నుంచి వచ్చిన కూచిపూడి నాట్యగురువు సీత ప్రసాద్‌ శిష్య బృందం తమ నృత్యప్రదర్శనతో అలరించారు. అలాగే హైదరాబాద్‌ సెంట్రల్‌ యూనివర్సిటీ డ్యాన్స్‌ విభాగం విద్యార్థులు గౌతమ్‌ మహేశ్వర్‌, భార్గవి, స్నేహ, స్వాతి, రమ్య సాహితి, త్రైలోక్య, మౌనిత సాహు, శరత్‌కుందూ తదితరులు అలరిపు, నరసింహన్‌, తిల్లాన తదితర అంశాలను ప్రదర్శించారు.

అన్నమయ్యపురంలో..

మాదాపూర్‌లోని అన్నమయ్యపురంలో నిర్వహిస్తున్న నాద బ్రహ్మోత్సవం కార్యక్రమంలో భాగంగా బుధవారం సాత్విక నృత్యప్రదర్శన అలరించింది. శ్రీ భాస్కర డ్యాన్స్‌ అకాడమీ గురువు డి.సాత్విక శిష్యబృందంతో గణపతి తాళం, చక్కనితల్లికి, సిరుతనవ్వులవాడు, ఇన్నిరాసులయునికి వంటి కీర్తనలకు నృత్యంతో సందర్శకులను అలరించారు. కార్యక్రమానికి భారతీయం సంస్థ అధినేత జి.సత్యవాణి, మహీంద్ర యూనివర్సిటీ ప్రొఫెసర్‌ డా.రాజారావు త్రిపురనేని, ఈటీవీ చీఫ్‌ ప్రొడ్యూసర్‌ అజయ్‌శాంతి తదితరులు పాల్గొని కళాకారులను అభినందించారు.



పాలీక్లినిక్‌ ప్రారంభం

రాయదుర్గం: ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా వైద్యులు పనిచేయాలని చేవెళ్ల పార్లమెంటు సభ్యుడు కొండా విశ్వేశ్వర్‌రెడ్డి సూచించారు. గచ్చిబౌలి డివిజన్‌ గౌలిదొడ్డిలో నూతనంగా ఏర్పాటు చేసిన రాహుల్‌ ఫార్మసీ, పాలీ క్లినిక్‌ను ఆయన కార్పొరేటర్‌ గంగాధర్‌రెడ్డితో కలిసి బుధవారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండేలా ధరలు నిర్ణయించాలని సూచించారు. కార్యక్రమంలో డాక్టర్లు రాహుల్‌, నీలిమ, విద్యా యాదవ్‌, నితిన్‌యాదవ్‌, రాజేంద్ర, గోపాలకృష్ణ, మల్లికార్జున, ప్రజాప్రతినిధులు, నాయకులు, కాలనీవాసులు, ఆస్పత్రి ఉద్యోగులు పాల్గొన్నారు.

బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో..

కూకట్‌పల్లి: కూకట్‌పల్లి జోనల్‌ కార్యాలయంలో బుధవారం జోనల్‌ కమిషనర్‌ అపూర్వ చౌహాన్‌ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు జరిగాయి. జోనల్‌ కమిషనర్‌ సతీమణితో కలిసి హాజరయ్యారు. మూసాపేట, కూకట్‌పల్లి జోనల్‌ కార్యాలయం మహిళా ఉద్యోగులందరూ ఉత్సాహంగా పాల్గొన్నారు

ఆర్టీసీ డిపోలో..

మూసాపేట: కూకట్‌పల్లి ఆర్టీసీ డిపోలో బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో డిప్యూటీ ఆర్‌ఎం కవిత, డిపో మేనేజర్‌ హరి, అసిస్టెంట్‌ మేనేజర్‌ లత, ఎం.ఎఫ్‌. రాజేశ్వరి పాల్గొన్నారు.

ఆశా వర్కర్స్‌ ఆధ్వర్యంలో..

బాలానగర్‌: బాలానగర్‌లోని అంబేద్కర్‌ భవనంలో ఆశా వర్కర్స్‌ యూనియన్‌(సీఐటీయూ) అనుబంధ సంఘం ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో సీఐటీయూ మేడ్చల్‌, మల్కాజ్‌గిరి జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్‌, ఆశా వర్కర్స్‌ యూనియన్‌ నాయకురాలు సబియా, విజయ, మంజుల, పద్మావతి, రుక్మిణి, సోమలత, సువాసిని, స్వర్ణ తదితరులు పాల్గొన్నారు.



కూకట్‌పల్లి ఆర్టీసీ డిపోలో..



బాలానగర్‌లోని అంబేద్కర్‌ భవనంలో ఆశా వర్కర్స్‌ ఆధ్వర్యంలో..



కూకట్‌పల్లి జోనల్‌ కార్యాలయంలో..



కూకట్‌పల్లి కోర్టులో నిర్వహించిన బతుకమ్మ వేడుకలో పాల్గొన్న మహిళలు



ఆదిత్యానగర్‌లో బతుకమ్మ వేడుకలో పాల్గొన్న కాలనీ మహిళలు